వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 13 జనవరి 2023

# రాజంపేట సబ్‌కలెక్టర్‌గా అహ్మద్‌ఖాన్

## ఐఎఎస్ అధికారి వస్తారంటూ ముందే చెప్పిన 'వార్త'



రాజంపేట అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త

రాజంపేట సబ్ కలెక్టర్‌గా పార్మన్ అహ్మద్‌ఖాన్‌ను నియమిస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిఒ నంబరు 84 వెలువడింది. తూర్పుగోదావరి జిల్లా చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేస్తున్న అహ్మద్‌ఖాన్‌ను రాజంపేట సబ్‌కలెక్టర్‌గా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న ఆర్‌డిఒ డి.కోదండ రామిరెడ్డిని విజయవాడ జిఏడిలో రిపోర్టు చేయాలని బదిలీ ఉత్తర్వుల్లో చీఫ్ సెక్రటరి ఆదేశించారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరి జిఒలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి శుక్రవారం ఇక్కడి నుంచి రిలీవ్ కానున్నట్లు సమాచారం. నూతన ఐఎఎస్ అధికారి అహ్మద్‌ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. ఈ మేరకు రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయానికి సమాచారం అందింది. 2020 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి అహ్మద్‌ఖాన్ హర్యానా రాష్ట్రానికి చెందినవారు. 2020-21లో నెల్లూరు అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేశారు. ఢిల్లీలో అహ్మద్‌ఖాన్ శిక్షణ పొందారు. రాజంపేటకు సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన కేతన్‌గార్గ్ బదిలీ అయి ఆరు నెలలు కాకమునుపే మరో ఐఎఎస్ అధికారిని నియమించడం ప్రాధాన్యత సంతరించుకొంది.

# సంక్రాంతి పండుగకు పల్లె బాట పట్టిన పట్టణ వాసులు



రాయచోటి.జనవరి12 ప్రభాతవార్త

సంక్రాంతి పండుగకు పట్టణవాసులు పల్లెబాట పట్టడంతో పట్టణాల్లోని బస్టాండ్‌లు కిటకిటలాడుతున్నాయి. పల్లెల్లో సంక్రాంతి పండుగ సందడి మొదలైంది. మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకునే సంక్రాంతి పండగ హిందువులకు పెద్ద పండుగ ఈ పండుగకు ఎక్కడున్నా కూలీలు ఉద్యోగులు పట్టణాల్లో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ప్రజల్లో సందడి ఉంటుందని భావించి పల్లెలకు పయనమయ్యారు. దీంతో ఆర్టీసి ప్రత్యేక బస్ సర్వీస్ ఏర్పాటు చేసింది. గ్రామాల్లో అందరితో కలిసి ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకోవడానికి ప్రజలు ఉబలాటపడుతున్నారు. పండుగ పూర్తయిన తర్వాత నాలుగైదు రోజులు అక్కడే ఉండి అందరితో హాయిగా నిర్వహించుకుంటారు. రాయచోటి పట్టణంలో 60శాతం మంది పల్లెల నుంచి వచ్చిన వారే వీరంతా పండుగలకు పల్లెబాట పట్టారు. భోగి పండుగ శనివారం ఉన్నది పండుగకు ఒక్కరెజు సమయం ఉండడంతో అందరు పయనం అయ్యారు. దీంతో బజార్లు బస్టాండ్లు దుకాణాలు రద్దీగా మారాయి. పూర్తి జీవనోపాధి కోసం పల్లెవాసులు పట్టణాలకు వచ్చిన నివసిస్తున్న వారు పండుగ వేళ ఇంటిల్లిపాది సొంతూళ్లకు పయనమయ్యారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

## అధిక వసూళ్లపై పిర్యాదు చేయవచ్చు

## ఉపరవాణా కమిషనర్ మీరా ప్రసాద్ హెచ్చరిక



కడప, జనవరి 12 ప్రభాతవార్త :

సంక్రాంతి సందర్భంగా సీసీ బస్ ట్రావెల్స్ వారు.. ఆర్టీసీ నిర్ణయించిన ప్రకారమే ప్రయాణికుల నుండి ట్రావెల్ చార్జీలు వసూలు చేయాలని, ఎవరైనా అధిక చార్జీలు వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని.. ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం డిటిసి కార్యాలయంలో సిసి బస్ ఆపరేటర్లతో ఉప రవాణా కమిషనర్ ఈ మీరా ప్రసాద్ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్రాంతి సెలవుల సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. సీసీ బస్ ట్రావెల్స్ ఆపరేటర్లకు అధిక చార్జీలను వసూలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ప్రత్యేక తనిఖీ బృందాలతో సిసి బస్సులపై తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 19 కేసులు నమోదు చేసి వారికి జరిమాన విధించామన్నారు. సీసీ బస్సుల ఆపరేటర్లు అధిక చార్జీలు వసూలు చేస్తున్నారని తెలిస్తే.. సెల్ నెం. 9154294226 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. అంతే కాకుండా.. రవాణా వాహన యజమానులు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా వారి వాహనాలకు త్రైమాసిక పన్నులు చెల్లించాలన్నారు. పన్నులు చెల్లించకుండా వాహనాలను తిప్పడం చట్టరీత్యా నేరమన్నారు. పాత త్రైమాసిక పన్ను బకాయిలను ఎవరికి స్వచ్ఛందంగా ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చని.. అలా చెల్లించిన వారికి పెనాల్టీలో క్వార్టర్ మొదటి నెలలో 15%, రెండవ నెలలో 25% మూడవ నెలలో 50% రాయితీ ఉంటుందన్నారు. అలా కాకుండా.. తనిఖీలలో పన్నులు చెల్లించకుండా పట్టుబడిన వాహనాలకు పెనాల్టీలు వరుసగా 50% , 100%, 200% విధించబడుతుందన్నారు. కావున వాహన యజమానులు పాత బకాయిలు తక్షణమే చెల్లించాలని సూచించారు. జిల్లాలో పన్నులు చెల్లించని వాహనాలపై కేసులు నమోదు చేసేందుకు ప్రత్యేక బృందాలను మండలాల వారీగా నియమించటం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 2022 డిసెంబర్ 31 వరకు.. వైయస్సార్ జిల్లా రవాణా శాఖకు ప్రభుత్వం నిర్దేశించిన ఆర్థిక లక్ష్యం రూ 219.38 కోట్లు కాగా.. రూ 133.89 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు. అందులో క్వార్టర్లీ టాక్స్ రూ.58.52 కోట్లకు గాను రూ.34.87 కోట్లు, లైఫ్ టాక్స్ రూ.129.37 కోట్లకు గాను రూ. 76.35 కోట్లు, ఫీజులు రూ.17.62 కోట్లకు గాను రూ.10.84 కోట్లు, సేవా పన్ను రూ.5.18 కోట్లకు గాను రూ.2.36 కోట్లు, వాహన తనిఖీల ద్వారా రూ.8.70 కోట్లకు గాను రూ.9.48 కోట్ల మేర రాబడి వచ్చిందని తెలిపారు.

# గృహనిర్మాణ లక్ష్యాన్ని ప్రణాలికాబద్ధంగా అధిగమించాలి

## అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్ రామరాజు



కడప, జనవరి 12 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ పనుల లక్ష్యాన్ని ప్రణాలికాబద్ధంగా అధిగమించాలని కలెక్టర్ విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సభాభవన్ లో జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, అధికారులతో కలెక్టర్ నేరుగా సమీక్షించారు. ఈ సమావేశంలో కలెక్టర్ తోపాటు జేసీ సాయి కాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, హౌసింగ్ పిడి కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా.. రూపుదిద్దుకుంటున్న జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనులను లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు.. సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేయాలన్నారు. గృహ నిర్మాణాలలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వక పూర్తి అవగాహనతో లక్ష్యాలను అధికమించాలన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి కనిపించాలని, వెనకబడితే చర్యలు తప్పవని అన్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రతిరోజు సమీక్ష చేయాలని, నిర్దేశించిన, ఆశించిన పురోగతిని చూపాలని అన్నారు. అధికారులు చేసిన పనిని ఏ రోజుకారోజు ఆన్ లైన్లలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రెవెన్యు డివిజన్ల అధికారులు, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# బాల్యవివాహాలు చట్టరిత్యా నేరం

## -ప్రజలలో విస్తృత అవగాహన కల్పించండి

## -చీఫ్ సెక్రటరీ డా.జవహార్‌రెడ్డి



రాయచోటి.జనవరి12 ప్రభాతవార్త

రక్తహీనతలేని సమాజ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చీఫ్ సెక్రటరీ డా.జవహార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆరోగ్యం మరియు స్త్రీ శిశు సంక్షేమ, ప్రభుత్వ పథకాలు అమలులో అంశాలు గురించి ఆయన మాట్లాడుతూ రక్త హీనత లోపం ఉన్న గర్భిణీ స్త్రీలు ఆరోగ్య పరిస్థితులు పై ప్రత్యేక దృష్టి వారికి సరైన పోషకాహారం అందించాలన్నారు. గర్భిణీ స్త్రీలు ఎనీమియా బారిన పడకుండా ఉండేందుకు బాలింతలకు, చిన్నపిల్లలు బరువు తక్కువ ఉండటం, చురుకుతనం, లోపాలను తగ్గించడానికి అంగన్‌వాడీ కేంద్రాలు సరైన పోషకాహారాన్ని అందించాలని అన్నారు. జిల్లాలో పూర్తిగా బాల్యవివాహాలను అరికట్టాలన్నారు. పాఠశాలలో టాయిలెట్స్ వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను శతశాతం సాధించేందుకు ప్రతిశాఖ తప్పనిసరిగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేట్ హాస్పిటల్‌లో పుట్టిన పిల్లల నమోదు పక్కాగా జరగాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహం అరికట్టాలని అధికారులను ఆదేశించారు. బాల్యవివాహాలు నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయంలో ఉద్యోగుల ఖాళీలు, రోస్టర్ పై తాజా సమాచారాన్ని ఇవ్వాలని వివిఎస్ డబ్ల్యుఎస్ఏఓను ఆదేశించారు. సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను శతశాతం సాధించేందుకు ప్రతి శాఖ తప్పనిసరిగా కృషి చేయాలన్నారు.

# క్రీడా రంగానికి పెద్దపీట

## ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష,



కడప, జనవరి 12 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేసి ప్రాధాన్యతను కల్పించి, ప్రోత్సహించడం జరుగుతోంద ని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజాద్ భాష అన్నారు. గురువారం స్థానిక డిఎస్ఏ మైదానంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ధ్యాన్చంద్ అకాడమీ డైరెక్టర్ సుభాన్ భాష కారముతో హాకీ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి అంజాద్ భాష ఈ సంక్రాంతి పండుగ హాకీ పోటీల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తొలుత క్రీడాకారులను పరిచయం చేసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలని, మంచి మెలకువలను నేర్చుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభించి కార్యరూపం దాల్చేలా చూస్తామని అన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా విద్య, ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ పొందవచ్చునని చెప్పారు. జిల్లా నుంచి ఎందరో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి జిల్లా ఖ్యాతిని చాటి చెప్పారన్నారు. వారిని స్పూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. తదనంతరం హాకీ పోటీలలో గెలుపొందిన వారికి, రన్నర్స్ గా నిలిచిన వారికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీ-ఈఓ, డిఎస్‌డిఓ, వైకాపా నగర అధ్యక్షులు నారపరెడ్డి సుబ్బారెడ్డి నాయకులు షేక్ షఫీ, రామ్మోహన్ రెడ్డి, ఆర్ఎన్ఐ తోట కృష్ణ, టోర్నమెంట్ ఇన్చార్జీలు, కర్నూల్, అనంతపురం, నెల్లూరు, మదనపల్లి, రాయచోటి, కడప, తిరుపతి, కొండపేట జిల్లాలకు సంబంధించిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా రీసర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

## -గ్రౌండ్ ట్రూతింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి

## -సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్



రాయచోటి.జనవరి12 ప్రభాతవార్త

నిర్దేశించిన గడువులోగా రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిసిఎల్ఎ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్, జేసీలను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రౌండ్ ట్రుతింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులకు విఆర్‌వోలు, విలేజ్ సర్వేంట్‌లు తప్పకుండా ఉండాలన్నారు. వివిదాలు లేని భూ రికార్డులను రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపపడుతోందని అధికారులు, సిబ్బంది సమన్వయంతో కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ పివోఎల్ఆర్ జాగ్రత్తగా వెబ్‌ల్యాండ్ లో నమోదు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాలు పరిశీలించి త్వరితగతిన పంపిణీ చేయాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే కార్యక్రమాన్ని సంబందిత అధికారులు పక్కాగా చేపట్టాలన్నారు. గ్రామాలలో గ్రౌండ్ ట్రుతింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్‌లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామాలో గ్రామ కంఠంకు చెందిన ప్రభుత్వ భవనాలు, రోడ్లు, చెరువులు తదితర వాటి సర్వే పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిఆర్‌వో సత్యనారయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ ఢీకొని ముగ్గురు మృతి



జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణం నుంచి ప్రొద్దుటూరు వెళ్లే దారిలో ధర్మాపురం గ్రామం వద్ద గురువారం ఉదయం 11 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల వివరాల మేరకు ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు వైపు వస్తున్న 10 టైర్ల టిప్పర్ వాహనం అతి వేగంగా రోడ్డుపై నిలబడి ఉన్న ముగ్గురిపై దూసుకొని వెళ్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు శరీర భాగాలు తునాతునకలై అతి దారుణంగా మృతి చెందారు. అనంతరం టిప్పర్ పల్టీలు కొట్టింది. ముగ్గురు ఘటనా స్థలంలోనే మృతి చెందారు. ప్రమాదంలో మరణించిన డ్రైవర్ ఉప్పలపాడు గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌గా తెలిపారు. ఈ ప్రమాదాన్ని చూసి సమీపంలోని గ్రామ ప్రజలు ఉలిక్కిపడ్డారు. విషయం తెలిసిన వెంటనే జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు.

# ధర ఉన్నా దిగుబడి లేని కేపీ ఉల్లి



దువ్వూరు, జనవరి 12, ప్రభాతవార్త:

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ఉల్లి పంట ప్రస్తుతం దిగుబడి దశల్లో ఉన్నాయి. అక్కడక్కడ కేపీ ఉల్లిని రైతులు పొలం నుంచి వేరు చేసి వ్యాపారులకు అమ్ముతున్నారు. దురదృష్టం ఏమిటంటే ఈ ఏడాది సాగు చేసిన కేపీ ఉల్లి రైతులకు ధర అధికంగా ఉన్నా దిగుబడి లేకపోవడం గమనార్హం. గతేడాది మంచి దిగుబడి ఉండి ధర లేదు. ఈ ఏడాది అధిక ధర ఉంటే దిగుబడినామమాత్రంగా ఉంది. ప్రస్తుతం ఉల్లిగడ్డలు నాణ్యత గలవి క్వింటాళుకు రూ.10వేలు చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. అయితే నాణ్యత గల కేపీ ఉల్లి గడ్డలు ఎక్కువ మంది రైతుల వద్ద రాలేదు. కొద్ది మంది రైతులకు మాత్రమే పండాయి. వాతావరణపరిస్థితులు అనుకూలించకపోవడం, భారీవర్షాలు, పొగ మంచుతో కేపీ ఉల్లి పంట దెబ్బతింది. ఎకరాకు 4 బస్తాల నుంచి 25 బస్తాల వరకు కూడా దిగుబడి వస్తుంది. అయితే సరాసరి సగటున ఎకరాకు 10 బస్తాలు దిగుబడి కూడా రాని రైతులున్నారు. ఎకరాకు సుమారు రూ.70వేల వరకు సాగు చేశారు. 10 క్వింటాళ్లు కేపీ ఉల్లి దిగుబడి వస్తే పెట్టుబడి వస్తుందని, లేకపోతే నష్టాలు వస్తాయన్నారు. కొందరికి 4,5 క్వింటాళ్లు పండాయి. నాణ్యత లేకపోవడంతో వాటిని కేవలం రూ.4వేలకు కనుగోలు చేస్తున్నారు. కొంత మంది రైతులకు 30 బస్తాలు దిగుబడ రావడంత రూ.3లక్షలు వరకు డబ్బులు వస్తున్నాయి. కేవలం 5% మంది రైతులకు మాత్రమే ఈ విధంగా కేపీ ఉల్లి పండింది. మండలంలో మూడిండ్లపల్లె, నీలాపురం, మదిరేపల్లి, చిన్నసింగనపల్లె తదితర గ్రామాల్లో ఎక్కువ విస్తీర్ణంలో కేపీ ఉల్లిని సాగు చేశారు. భారీ వర్షాల తరువాత కొంత మంది రైతులు ఉల్లి పంట దెబ్బతినడంతో మేకలు, గొర్రెలకు వదిలేశారు. కొంతమంది రైతులు ఉన్న పంటను ఎరువులు, మందులు కలుపుకొని పంటను దక్కించుకున్నారు. అయినా సరైన దిగుబడి లేక రైతులు నష్టపోయారు. ఏది ఏమైనా ఈఏడాది కేపీ ఉల్లి రైతుల పరిస్థితి విచిత్రమని చెప్పవచ్చు. అదిక ధర ఉన్నా దిగుబడి లేకపోవడంతో కేపీ ఉల్లి రైతులు అధిక లాభాలు పొందలేకపోయారు.

# అక్రమ అరెస్టులతో టిడిపిని అడ్డుకోలేరు

## వైపాకా అరాచకపాలనకు రోజులు దగ్గర పడ్డాయి

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి

మదనపల్లె, జనవరి 12

ప్రభాతవార్త :



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతన్న శ్రీనివాసులురెడ్డి

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్ప దుతూ అరాచక పాలనచేస్తోందని కడప పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీఇన్‌చార్జ్ శ్రీనివాసులురెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డిలు తెలి పారు. గురువారం మదనపల్లెలోని సబ్‌జైలులో ఉన్న టిడిపి నాయకులను వీరు పరామర్శించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో తెలుగుదేశం పార్టీని అడ్డు కోలేరని వైకాపా పాలనకు రోజులు దగ్గర పడుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిఓనెంబర్ 1 తెచ్చి అరాచక పాలనకు పాల్పడుతున్నారన్నారు. నల్లచట్టాల తో టిడిపి నాయకులను అడుగడుగునా అరెస్టు చేసి భయ భ్రాంతులు చేస్తున్నారన్నారు. ఈ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు వైకాపాకు బుద్ధిచెప్పి టిడిపిని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పై శాంతియుతంగా టిడిపి నాయకులు ప్రజల్లోకి తీసుకెలుతున్న ప్రభుత్వం అక్రమంగా అరెస్టులకు పాల్పడుతుందన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి దురాగతానికి పాల్పడి ఉంటే జగన్ పాదయాత్ర చేసి ఉండేవారని తెలిపారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఇంకా ఎన్నాళ్ళు కొనసాగుతాయని వారుపేర్కొన్నారు. యువ నాయకులు మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టే యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీ మరింత బలపడి వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా బాబు, నియోజకవర్గ నాయకులు శ్రీరామనేని జయరామనాయుడు, పర్వీన్‌తాజ్, ఎస్.ఎ.మస్తాన్, సురేంద్ర యాదవ్, దొరస్వామినాయుడు, ఆదినారాయణ, శ్రీరాములు, మహబూబ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర సైబర్ నేరస్తుడు అరెస్ట్

## - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్





కడప క్రైం, జనవరి 12, ప్రభాతవార్త:

అంతర్‌రాష్ట్ర సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. స్థానిక పోలీస్ పెన్నార్ కాన్ఫరన్స్ సమావేశంలో మందిరంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో మోదైన కేసుల్లో నిందితుడైన వెస్ట్‌బెంగాల్‌కు, పుర్‌బాలర్‌దబాన్‌పూర్ జిల్లాకు చెందిన శంకర్‌మండల్‌ను గురువారం ఉదయం ప్రొద్దుటూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అతన్ని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శంకర్ మండల్ అనే ముద్దాయి డిప్లొమో వరకు చదువుకని నెట్‌వర్క్ ఉపయోగించే విషయంలో అనుభవం కలిగి పలు నేరాలకు పాల్పడడం జరిగిందన్నారు. బాధితులకు మోసపూరిత ఫోన్ కాల్స్ చేస్తూ ఆన్‌లైన్ మోసాలకు పాల్పడేవారన్నారు. అతను నాప్‌టాల్ లక్కీ డ్రాకు ఎంపికయ్యారని నమ్మించి అతని బ్యాంకు వివరాలు తెలుసుకొని అందలో సుమారు రూ.16లక్షలు ఉండడాన్ని గమనించి ఒక పథకం ప్రకారం బాధితుల నుంచి డబ్బులు వేయించుకోవడం జరిగిందన్నారు. బాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కడప సైబర్ సెల్ టీం వారు ముద్దాయి వాట్సాప్ నెంబరు ద్వారా ప్రయత్నించగా ఆచూకి లభ్యం కావడంతో చాకచక్యంగా అరెస్టు చేశామన్నారు. ముద్దాయిని అరెస్టు చేయడంలో కృషి చేసిన సైబర్ క్రైం టీం, ప్రొద్దుటూరు పోలీసు అదికారులను ఈ సందర్భంగా అభినందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ తుషార్ డూడి, క్రపొద్దుటూరు ఏఎస్పీ, ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌సిఎన్‌జీ స్టేషన్‌ను కడపలో ఏర్పాటు చేయడం అభినందనీయం

## ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, ఎం.పి. అవినాష్ రెడ్డి



కడప , జనవరి 12, ప్రభాతవార్త:

సీజీడీ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఏజీ అండ్ పీ ప్రథమ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటి లిక్విఫైడ్ కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌సిఎన్‌జీ) స్టేషన్‌ను కడపలో ఏర్పాటు చేయడం అభినందనీయం అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా పేర్కొన్నారు. కడప నగర శివార్లలో.. రాష్ట్రంలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేసిన నూతన లిక్విఫైడ్ %d% కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (ఎల్‌సిఎన్‌జీ) స్టేషన్‌ను గురువారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా.. కడప పార్లమెంటరీ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, ఏజీ అండ్ పీ ప్రథమ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీ-ఈఓ అభిలేష్ గుప్తా లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. సంప్రదాయం ఇంధన వనరుల లాంటి పెట్రోల్ డీజల్‌తో పోలిస్తే సి.ఎన్.జీ. లో అధిక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో పర్యావరణ హితమైన వాతావరణాన్ని సృష్టించడం జరుగుతుందన్నారు. ఈ సహజ వాయువు వినియోగం కారణంగా.. వాహనాలు, పరిశ్రమలు విడుదల చేసే గాలి కాలుష్య కారకాలైన విషపూరిత రసాయనాలను అరికట్టడం సాధ్యమవుతుందని, అంతేకాకుండా.. దేశానికి అవసరమైన ఇంధన నిల్వలను సమృద్ధి చేసుకోగలమని తద్వారా దేశ ఆర్థిక ప్రగతి పురోగమనం వైపు నడిచేందుకు తోడ్పడుతుందన్నారు. రాష్ట్రంలో సి.ఎన్. జీ., పరిశ్రమలు, వాణిజ్య, గృహ విభాగాల కోసం సహజవాయువు అందించేందుకు చేపట్టిన కార్యక్రమాలను వేగ వంతం చేసేందుకు ఎజి%d%పి లాంటి సంస్థలు తగిన ప్రోత్సాహం అందిస్తున్నాయన్నారు. కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి హానికరమైన ఉద్గారాలను విడుదల చేయకుండా పర్యావరణ హితకారి కావడంతో ఈ సహజ వాయువును "హరిత ఇంధనం"గా వాడుతున్నారన్నారు. ఈ నూతన స్టేషన్ ప్రారంభంతో.. కడప నగర వాసులు, పరిసర ప్రాంతాల వారికి హరిత ఇంధనం అందుబాటులోకి వచ్చిందన్నారు. అంతేకాకుండా ఇలాంటి మౌలిక సదుపాయాలలో స్వచ్ఛమైన, హాని రహిత పర్యావరణ వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై 26నుంచి పాదయాత్ర

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు

మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 26నుంచి మార్చి 26వరకు రాష్ట్రంలో పాదయాత్ర చేపడుతున్నట్లు కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో పాదయాత్ర చేపట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధం అయ్యిందన్నారు. దేశంలో జరుగుతున్న రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రకు విశేష స్పందన లభిస్తుందన్నారు. ఎస్‌సి సబ్‌ప్లాన్ నిదులు, గ్రామ పంచాయిల్లో సర్పంచ్ నిధులు పక్కదారి పట్టాయన్నారు. బిసి, ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఉచిత కరెంటు ఇస్తే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు అమర్చుతూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మూడున్నరేళ్లల్లో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా విస్మరించారన్నారు. గత తెలుగుదేశం పార్టీ చేపట్టిన పథకాలు, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామన్నారు. దేశంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో పార్టీ రోజు రోజుకు భలపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ మయ్యప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతం, మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నాగమధు, ఏపిసిసి సభ్యులు షంషీర్, నాగూర్‌వల్లీ, వేమయ్య, డిసిసి అధ్యక్షులు గిరీష్‌కుమార్, పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డిసాహెబ్, నాయకులు ఇంతియాజ్, నజీర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటర్‌కు ఆధార్ అనుసందానం తప్పనిసరి : ఆర్‌డిఓ

మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :



ఓటర్‌కు ఆధార్‌కార్డు అనుసంధానం తప్పనిసరి అని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. గురువారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటి పరిధిలోని బిఎల్‌ఓలతో ఆర్డీఓ సమావేశం నిర్వహిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ మున్సిపాలిటి పరిధిలో ఉన్న ప్రతి ఓటుకు ఆధార్‌కార్డును తప్పనిసరిగా అనుసందానం చేయాలన్నారు. బిఎల్‌ఓలు విధులు నిక్కచ్చిగా వ్యవహరించి ఓటర్ జాబితా తప్పుల తడకగా లేకుండా చూడాలన్నారు. పోలింగ్‌బూతుల వారీగా ఓటర్ల జాబితాను సిద్దం చేయాల న్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉంటే సంబంధిత బిఎల్‌ఓలపైన చర్యలు ఉంటాయన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, తహశీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ బిఎల్‌ఓలు ఓటర్లజాబితా తయారీలో నిక్కచ్చిగా వ్యవహరించా లన్నారు. ప్రతి ఎన్నికకు ఓటర్లే ప్రధాన తీర్పుదారులు అన్నారు. ఆధార్‌కార్డు ఓటుకు అనుసందానం చేయడం వల్ల దొంగ ఓట్లకు స్వస్థి చెప్పవచ్చునన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకే గడప గడపకు : ఎమ్మెల్యే

మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :



క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలను తెలుసుకునేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. గురువారం పట్టణంలోని 29వ వార్డులో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా ప్రభుత్వం మంజూరు చేస్తున్న నవరత్నాల బుక్‌లెట్‌ను ఎమ్మెల్యే గడప గడపకు తీసుకెళ్లి లబ్దిదారులకు అవగాహన కల్పించారు. అనం తరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలో ఇప్పటి వరకు 29వార్డుల్లో గడప గడప కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రతి ఇంటికి వెళ్ల డం వల్ల వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్హులైన వారికి ప్రభుత్వ పథకా లను అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా రెడ్డి, కౌన్సిలర్లు డిష్ రామక్రిష్ణారెడ్డి, కరీముల్లా, ఎస్‌వి. రమణ, భాను, వసీంఅక్రం, నాయకులు సదా శివరెడ్డి, దండు కరుణాకర్‌రెడ్డి, సుధా కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## యువగళం పోస్టర్ల ఆవిష్కరణ

మదనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త :



పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద గురువారం యువగళం పోస్టర్లను ఆవిష్క రించారు. రాష్ట్ర తెలుగుయువత అధ్య క్షులు శ్రీరామ్‌చినబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షతన తొలుత ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు సందర్భంగా యువగళం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్‌జె.వెంకటేష్, సురేంద్రయాదవ్, జయమ్మ, కార్యకర్తలు, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిటి కళాశాల మాజీ ఫిజికల్ డైరెక్టర్ గిరిరావు మృతి

మదనపల్లెక్రైం, జనవరి 12 ప్రభాతవార్త:



బిటి కళాశాల మాజీ ఫిజికల్ డైరెక్టర్, పుట్‌బాల్, హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్‌జి గిరిరావు మృతి చెందారు. మండలంలోని వలసపల్లె పంచాయతీలో స్నేహితుల వద్దకు వెళ్ళిన గిరిరావు వ్యవసాయబావిలో ఓ బాలిక ప్రమాద వశాత్తు పడిపోవడం గమనించి ఆమెను కాపడడానికి గిరిరావు బావిలోకి దూకాడు. ఈ క్రమంలో బాలికను కాపాడిన గిరిరావు నీటి అడుగున ఉన్న పొదల్లో చిక్కుకొని అక్కడిక్కడే మృతి చెందారు. గిరిరావు భార్య జలజ కన్నె మడుగు జడ్పిహైస్కూల్ పీడిగా పనిచేస్తున్నారు. కుమారుడు హితేస్ హాకీ క్రీడాకారునిగా గుర్తింపు పొందారు. గిరిరావు మృతదేహాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజా, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు రామా, స్కూల్ గేమ్స్ మాజీ కార్యదర్శి రామా, కరుణానిధి, సాయిశేఖర్‌రెడ్డి నివాళులర్పించారు.

## ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి

మదనపల్లెక్రైం, జనవరి 12 ప్రభాతవార్త:



ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని డిఎస్‌పి కేశప్ప పేర్కొ న్నారు. గురువారం పట్టణంలోని జేసిఎం పంక్షన్‌హాలులో ఆటోడ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా వాహనాలను డ్రైవ్ చేస్తుండడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. కొందరు మరణిస్తుండగా, మరి కొందరు తీవ్రంగా గాయపడుతున్నా రన్నారు. ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడు, ఓవర్‌టేకింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో ప్రమా దాలు జరుగుతున్నట్లు వివరించారు. వాహనాలకు ఆర్‌సి, డ్రైవర్‌కు లైసెన్స్ ఉండాలన్నారు. యూనిఫామ్ ధరించాలన్నారు. కేటాయించిన స్టాండ్లల్లో మాత్ర మే పార్కింగ్ చేయాలని సూచించారు. ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తే జరి మానా విదిస్తామన్నారు.నిబంధనలు పాటించకుంటే డ్రైవర్లపై కేసులు నమోదు చేసి ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారణకు చొరవ చూడాలంటూ ఆయన పిలుపునిచ్చారు. కార్య క్రమంలో తాలూకా సిఐ సత్యనారాయణ, ఎస్‌ఐలు హరిహరప్రసాద్, చంద్ర మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి భారీ స్పందన

నిమ్మనపల్లె, జనవరి 12 ప్రభాతవార్త:



టిడిపి రాష్ట్ర అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన ఇదేమి ఖర్మ కార్యక్రమం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నిమ్మన పల్లె మండలం రాచవేటివారిపల్లె పంచా యతీలో గురువారం ఘనంగా పార్టీ మండల అధ్యక్షులు వెంటకరమణ అధ్యక్ష తన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి రాటకొండ వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరై పంచాయితీల్లోని గ్రామాల్లోసమస్యలు గ్రామ గ్రామాన, ఇంటింటి తిరిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు మేష రామక్రిష్ణ, పారిజాత మల్లికార్జున, మాజీ జడ్పిటిసి వసంత మునిరత్నం, మండల మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు, టిడిపి నాయకులు గంగారపు నవీన్, రాటకొండ మధుబాబు, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీలోని 7వ వార్డు (ఎస్సీ కాలనీ)లో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని గురువారం జమ్మల మడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి పార్లమెంటు అధ్యక్షులు లింగారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలోకి 10 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు. యువకులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, రాజ శేఖర్, లోకేష్, ముద్దనూరు హరి, పుల్లయ్య, విజయ్, త్యాగరాజు, కుమార్, నెల్సన్‌కుమార్, ఓబులేసు, రఫీ, ఖదీర్, ఎంఎం బాషా, పాపోడు, చిన్నబాబు, లక్ష్మయ్య, నరసింహులు, బాబు, కల్యాణ్, శేఖర్, నవీన్, పెద్దయ్య, తులసి కాంత్, శశి, వినోద్, రాంబాంబు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ

– ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమ సభలో పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం, జనవరి 12, ప్రభాతవార్త:



కమలాపురం మున్సిపాలిటీ పరిధి లోని 6వ వార్డులో గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మైనార్టీల సంక్షేమాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సామాన్య ప్రజలపై పన్నుల భారం పెంచి నిత్యావసర వస్తువుల ధరలు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కమలాపురం నియోజకవర్గంలో కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని కార్యకర్తల ధనార్జనే ధ్యేయంగా పనులను అస్తవ్యస్తంగా చేయడం జరుగుతోందని ముఖ్యంగా కమలాపురంలో చిన్నపాటి వర్షం పడినా వీధులన్నీ జలమయం అవుతున్నాయని పుత్తా నరసింహారెడ్డి ఆగ్ర హం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కమలాపురం మండల టీడీపీ నాయకులు, టీడీపీ కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం

– జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం, జనవరి 12, ప్రభాతవార్త:



కమలాపురం పట్టణంలోని 12, 13 వార్డుల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలకు నవరత్నాల పథ కాల గురించి జడ్పీటీసీ నరేన్ రామాం జులరెడ్డి వివరించారు. గురువారం ఆయన గడప గడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాల వల్ల ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయ కులు, అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ యువ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు




కడప లీగల్, జనవరి 12, ప్రభాతవార్త:

కడప నగరం ఐటీఐ సర్కిలఖ్‌లో ఉన్న ప్రభుత్వ ఐటీఐ కాలేజీలో నెహ్రూ యువ కేంద్రం వారు ఏర్పాటు చేసిన జాతీయ యువ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కవిత విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి యువత మద్యం మత్తుకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మికులు, ఉచిత న్యాయ సహాయం, పీఎన్ఎల్‌డీటీ చట్టం, నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రిపిక్ పదార్థాల చట్టం 1985 అంశాలను వివరించారు. కార్యక్రమంలో స్టెప్ సీఈవో సాయిగ్రేస్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాయితేజ, జిల్లా యూత్ ఆఫీసర్ మణికంత, విజేత మహిళా మండలి అధ్యక్షులు అరుణకుమారి పాల్గొన్నారు.

## పల్లెల్లో కనీస సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత : ఎమ్మెల్యే



కురబలకోట, జనవరి 12 ప్రభాతవార్త :

పల్లెల్లో కనీససౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తంబళ్ళపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలి పారు. గురువారం కురబలకోట మండలం దాదంవారిపల్లె గ్రామ పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయం గా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. పల్లెల్లో సిసిరోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యం, మంచినీటిసరఫరా పైపులైన్‌లకు ఏర్పాటుచేసి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ప్రజలకు తెలిపారు. నాడు-నేడు పథకంకింద భద్రయ్య గారిపల్లె, దాదంవారిపల్లెలో నిర్మించిన పాఠశాల గదులను ప్రారంభించారు. కార్య క్రమంలో అంగళ్ళు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ డిఆర్.ఉమాపతిరెడ్డి, ఎస్‌వియూనివర్సిటి పాలకమండలి సభ్యులు క్రిష్ణారెడ్డి, ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి జ్యోతి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసానిచంద్రశేఖర్‌రెడ్డి, ముది వేడు రాయల్‌బ్రదర్స్ అంజాద్‌ఖాన్, ఫిరోజ్‌ఖాన్, అంగళ్ళు, మట్లివారిపల్లె సర్పంచ్‌లు పోరెడ్డి విశ్వనాథ్‌రెడ్డి, సామి రెడ్డి, డైరెక్టర్ వసంతరెడ్డి, అధికారులు తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలీఫ్‌కుమార్, హౌసింగ్ ఏఈ వెంకటరెడ్డి, ట్రాన్స్‌కో లైన్‌ఇన్స్‌పెక్టర్ మహేష్, విఆర్‌ఓలు వేణుగోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు, గ్రామ సచివాలయ సెక్రటరీలు, నాయ కులు రాజశేఖర్, బ్యాంకు నారాయణ, సచివాలయ గ్రామ కన్వీనర్లు సురేంద్రరెడ్డి, ఇబ్రహీలుపాల్గొన్నారు.

## వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి




కురబలకోట, జనవరి 12 ప్రభాతవార్త:

స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. గురువారం వివేకానంద జయంతిని పుర ష్కరించుకొని మిట్స్‌లో జాతీయ దినోత్స వాన్ని నిర్వహించారు. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ వివేకానంద స్ఫూర్తితో ముందు కెళ్లాలన్నారు. మహిళలు టెక్నికల్, మెడిషిన్‌లో, కళారంగంలో రాణిస్తు న్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు పిచ్చలవాండ్లపల్లెలో గ్రామసభ

కురబలకోట, జనవరి 12 ప్రభాతవార్త :

ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులతో శుక్రవారం పిచ్చలవాండ్లపల్లెలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ భీమేశ్వర్‌రావు తెలిపారు. నిర్వాసితులు తమ సమస్యలను ఈ సభలో అధికారుల దృష్టికి రావచ్చునని ఆయన కోరారు.

## నల్లబోతుల ఆధ్వర్యంలో యువగళం పోస్టర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జాతీయ యువ జన దినోత్సవం సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబో తుల నాగరాజు ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు సంబంధించిన " యువ గళం "పోస్టర్‌ను స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి మరియు తెలుగు యువత సభ్యులు ఆవిష్కరించారు. ముందుగా స్థానిక శివాల యం రోడ్డులోని స్వామి వివేకానంద విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్ల బోతుల నాగరాజు మీడియాతో మాట్లా డుతూ ఈ జనవరి 27 నుండి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేపట్ట నున్న పాదయాత్రను అడ్డుకునేందుకు రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెం.1 తెచ్చాడని విమర్శించారు. ఈ పాదయాత్ర 400 రోజులు 4000 కిలోమీటర్లు కొనసాగుతుందని పేర్కొన్నారు రాష్ట్రం లో నవరత్నాల పేరుతో విద్యావసర, విద్యుత్తు ధరలు పిచ్చి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. నారా లోకేష్ పాద యాత్రకు టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి 100 మంది యువకులు ఆయన వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలుగు యువ త జిల్లా అధ్యక్షులు పుత్తా ఎల్లారెడ్డి మాట్లా డుతూ స్వామి వివేకానంద చెప్పినట్లు ఉక్కు సంకల్పంతో జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు రాష్ట్ర యువత అలుపెరగని పోరాటం చేస్తుందని తెలిపారు సమావేశంలో కడప పార్లమెంటు కార్యదర్శి యమ్మనూరు ఆంజ నేయులు, పట్టణ కార్యదర్శి పల్లా సాయిరాం, ప్రొద్దుటూరు మండల తెలుగు యువత కార్యదర్శి షరీఫ్ కవి పాల్గొన్నారు.

## రూ.60లక్షలతో ఈద్గా మైదానం అభివృద్ధి పనులు

మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బంగారు మునిరెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులోని ఈద్గా మైదానం అభివృద్ధి పనులు టెండర్ టెండర్ దశకు తెచ్చామని త్వరితగతిన టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో మున్సిపల్ ఇంజనీర్ల తో, ముస్లిం మత పెద్దలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలో ఎంతో పవిత్రంగా రంజాన్ బక్రీద్ లాంటి పండుగ వేళలో ముస్లిం సోదరులు ప్రార్థన జరుపుకునే మైదానం అభివృద్ధి పను లకు దాదాపు 60 లక్షలతో టెండర్ దశకు తెచ్చిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి చైర్పర్సన్ లక్ష్మీదేవికి వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డికి ముస్లిం మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఈదుగా మైదానం అభివృద్ధికి నోచుకోలేదని ప్రస్తుతం అభివృద్ధి పనులకు శ్రీకా రం చుట్టేందుకు కృషి చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సి పల్ మైనారిటీ కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువును పరిశీలించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

ముద్దనూరు జనవరి 12, ప్రభాతవార్త



ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ముద్దనూరు మండలంలోని పెద్ద చెరువు పరిశీలించారు.మండలంలోని ఉప్పలూరు, ఆకుతోటపల్లె గ్రామాల మధ్య లో ఉన్న ఈ చెరువు వద్దకు ఎంపీ, ఎమ్మెల్యే లు గురువారం ఉదయం విచ్చేశారు. ఈ సందర్భంగా చెరువును పరిశీ లించారు. స్థానిక ప్రజలు నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు కార్యక్రమంలో పలువురు ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద

ముద్దనూరు జనవరి 12, ప్రభాతవార్త



శ్రీ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాతని ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి కొని యాడారు. ముద్దనూరు పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శ్రీ స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు జరిగాయి ఈ సందర్భంగా స్వామి వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. వైయస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి తోపాటు, సింగిల్ విండో డైరెక్టర్ శివారెడ్డి, సురేష్, గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడప విమానాశ్రయంలో భద్రతా చర్యలను బలోపేతం

– ప్రొటెక్షన్ ఫోర్స్ డీఐజీ బి.వెంకటరామిరెడ్డి

కడప క్రైం, జనవరి 12, ప్రభాతవార్త:



కడప విమానాశ్రయంలో భద్ర తా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై గురువారం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీఐజీ బి.వెంకట రామిరెడ్డి ఎస్పీ అన్బురాజన్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్ర యంలో పటిష్ట భద్రతా ఏర్పాటు చేయాలని అక్రమంగా ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అక్రమంగా ప్రవేశించకుం డా ప్రహరీగోడ ఎత్తు పెంచాలన్నారు. భద్రతకు ఫైర్, రెవెన్యూ, ఎస్‌పీఎఫ్, జిల్లా పోలీసు అధికా రులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. సమావేశం లో ఏఆర్ అదనపు స్పీ కృష్ణారావు, కడప డీస్పీ వెంకట శివారెడ్డి, చెన్నూరు సీఐ శ్రీనివాసులురెడ్డి, వల్లూరు ఎస్పై విష్ణువర్ధన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## కార్యకర్తల నిర్ణయమే శిరోధార్యం

కడప ఎడ్యుకేషన్, జనవరి 12, ప్రభాతవార్త:

ఈపీటీఎఫ్ జిల్లా కార్యకర్తల జిల్లా కమిటీ నిర్ణయం మేరకు ప్రధాన కార్య దర్శిగా కొనసాగుతున్నట్లు సీవీ ప్రసాద్ తెలిపారు. రాష్ట్రశాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటన సర్కులర్‌పై రాష్ట్ర హైకో ర్టు ద్వారా న్యాయ పోరాటం చేస్తామని అప్రజాస్వామిక విధానాలను తిప్పికొడ తామని తెలిపారు. సంఘాన్ని కొంత మంది రాజకీయ పార్టీలుగా మారుస్తు న్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ఎంపిక చీకటి ఒప్పందాలను ప్రశ్నించి నందుకు పదవి నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటనలో తెలిపారు. నిరంకుశంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక చేయడమే కాక బైలా ఉల్లంఘించిందని విమర్శించారు. అభ్యర్థిని ప్రకటించకముందే చేట్టా పట్టాల్ వేసుకొని ఏపీటీఎఫ్ సమావేశాల్లో పోటీ చేసే అభ్యర్థిని కూర్చోబెట్టి ముందే అవగాహన చేసుకొని జరిగిన అసంబ ద్ధాలను కార్యకర్తలు మీద రుద్దాలని రాష్ట్ర శాఖ ప్రయత్నించడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏపీటీఫ్ జిల్లా నాయకులు ఉమాకాంత్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

కడప ఏడురోడ్లు, జనవరి 12, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకు రాలు ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కడప నగరంలోని స్నేహా లయ నిరాశ్రయ వసతి గృహం నందు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డిలు హాజ రయ్యారు. వృద్ధులకు అందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, నగర మహిళా అధ్యక్షురాలు లావణ్య, ప్రవళిక, తిరుమలేష్, ప్రసాద్‌గౌడ్, శ్రీకాంత్, ప్రసన్న, సత్యం పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

జమ్మలమడుగు, జనవరి 12, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా జమ్మలముగులో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యం లో స్థానిక పీఆర్ ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో యూత్‌కు క్రికెట్ టర్నమెంట్ ప్రారంభించారు. టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా డీవైఎఫ్ఐ మాజీ నాయకులు వీరనాల శివనారాయణ మాట్లాడుతూ యువత క్రీడా రంగంలో రాణించాలన్నా రు. ప్రస్తుత తరుణంలో నేటితరం ఆటల కంటే మొబైల్స్‌లో ఎక్కువ సమయం వృథా చేస్తున్నారని క్రీడల వల్ల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కార్యక్రమం లో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్, మన్సూర్, కమాల్‌బాషా ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## బుగ్గవంక వంతెనలు వెంటనే నిర్మించాలి

– రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయ పార్టీల నేతల డిమాండ్

కడప వైద్యవిభాగం, జనవరి 12, ప్రభాతవార్త:



కడప నగరంలోని షహమీరియా మసీదు వద్ద ఉన్న మురాదియా నగర్, గుర్రాలగడ్డకు అనుసంధానంగా ఉన్న వంతెన, బాదుల్లా సాహెబ్ మకాన్ వద్ద ఉన్న నాగరాజు పేట రవీంద్రనగర్‌కు అను సందానంగా ఉన్న మరో వంతెనను వెంటనే నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగిం చాలని రాజకీయ పార్టీల నాయకులు మూకుమ్మడిగా డిమాండ్ చేశారు. కడప ప్రెస్‌క్లబ్‌లో గురువారం వంతెనల నిర్మాణాలపై ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు పఠాన్ మహ్మద్ అలీఖాన్, మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు షేక్ దస్తగిరి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం జరిగింది. సమావేశంలో నేతలు అందరూ సదరు వంతెనలను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా నేతలకు, సంబంధిత అధికారులకు పలు మార్లు విన్నవించినా స్పందించలేదని ఇప్పటికైనా ప్రజల కష్టాలు తొలగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నేతలు బి.నారాయణ, రామ్మోహన్, సీపీఐ నేత వెంకటశివ, ఎన్ఆర్సీ జేఏసీ జిల్లా కన్వీనర్ బాబు బాయ్, జనసేన నేత గౌస్‌బాషా, ఆమ్ఆద్మీ పార్టీ నేత శ్రీనివాసులు, లోక్‌సత్తా నాయకుడు కృష్ణయ్య, తెదేపా నేతలు అమీర్‌బాబు, హరి ప్రసాద్, బీఎస్పీనేత గుర్రప్ప, స్థానిక బాధిత ప్రజలు, ప్రతినిధి హమీద్ ఎంఆర్ఎఫ్ నాయకుడు షేక్ దస్తగిరి, ఆవాజ్ నాయకులు మగ్బూల్‌బాషా, ముస్లిం పోరాట సమితి నాయకుడు రఫీ, బీస్పీ నేత గుర్రప్ప, హేతువాదుల సంఘం, సీఆర్వీ ప్రసాద్, టిడిపి విద్యార్థి నాయకుడు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం : ఎస్ఈ

కడప ఏడురోడ్లు, జనవరి 12, ప్రభాతవార్త:



గురువారం నిర్వహిం చిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమంలో దాదాపు 5 సమస్యలు వివిధ మండ లాల నుంచి కడప, కొండాపు రం, సి.కె.దిన్నె తదితర సమస్యల కోసం ఫోన్ చేయడం జరిగిం ది. వ్యవసా యానికి సంబంధించిన మొత్తం 5 సమస్యలను వినియోగదారులు ఫక్షన్ ద్వారా తెలిపారు. ఈ సమస్య లను పరిశీలించి పరిష్కరిస్తామని ఎస్ఈ మునిశంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ పి.సుబ్రమణ్యం, జేఈ లావణ్య పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 150వ జయంతి

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం గిడ్డంగి వీధిలో శ్రీ గురు రాఘవేంద్ర సేవా సంఘం ఆధ్వ ర్యంలో స్వామి వివేకానంద 150 వ జయం తి సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు రెడ్డయ్య యాదవ్ హరీష్‌కుమార్ పల్లా లక్ష్మనరసింహులు చైతన్య సాంఘిక సేవా సంఘం అధ్యక్షులు కుసుమూరు వెంకటరమణయ్య ప్రధాన కార్యదర్శి ఈశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామి వివేకానంద చిత్రపటా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ కుమార్ మాట్లాడుతూ 1863 జనవరి 12న స్వామి వివేకానంద బెంగాల్ రాష్ట్రంలో జన్మించారని 1893 లో అమెరికాలోని చికాగో నగరంలో సర్వమత మహాసభలో పాల్గొని ఉపన్యసిస్తూ భారతదేశం గొప్ప సంస్కృతి కలిగిన దేశం అని కుల మతాలు ఎన్ని ఉన్నా అందరం భారతీయుల మని చాటి చెప్పారు ప్రపంచ దేశాలలో ఆయన ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారన్నారు ఆయన గౌరవాన్ని తనకు అవసరం లేదని నా దేశంలో ఉన్న పేదవారి జీవన విధానం దుర్భరంగా ఉందని వారి ఆదర్శంతో ఇక్కడికి వచ్చానన్నారు కార్యక్రమం లో 150 మంది పేద వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు దేవి సత్యనారాయణ గురుదేవ్ రామిరెడ్డి జెవివి నాయకులు ఆరవేటి చంద్రశేఖర రావు రవిబాబు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలపై నిషేధం ఎత్తివేయాలి

ఏపీ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ డిమాండ్

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త




రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి రాష్ట్రంలో ఫ్లెక్స్ ప్రింటర్స్‌ను నిషేధం విధించాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని లేదంటే ముద్రణ మిషన్లు క్లాత్ ప్రింటింగ్ చేయడానికి ఆధునీకరిస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఏపీ ఫ్లెక్స్ ప్రింటర్స్ అసోసియేషన్ అనుబంధం ప్రొద్దుటూరు శాఖ డిమాండ్ చేసింది గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ ఏపీలో సుమారు రెండు వేలకు పైగా ఫ్లెక్స్ ప్రింటింగ్ షాపులు ఉన్నాయని, ప్రత్యక్షంగాను పరోక్షం గాను పది లక్షల మంది ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో వీధిన పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వంద మైక్రాల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ ఉత్పత్తులను నిషేధించాలని తెలిపిందన్నారు కానీ ఫ్లెక్సీ పై ప్రింటింగ్ చేయాలంటే 220 మైక్రాన్ల పైన ఉంటేనే ప్రింట్ అవుతుందని తెలిపారు పివిసి ఫ్లెక్సీ కాకుండా ఎకో ఫ్లెక్సీనీ ఉపయోగిస్తున్నామన్నా రు ఈ ఫ్లెక్సీ ఆరు నెలల్లో మట్టిలో కరిగిపోతుందన్నారు ఫ్లెక్సీల నిషేధంపై పునరా లోచించాలని వారు డిమాండ్ చేశారు సమావేశంలో సృజన శ్రీనివాసరెడ్డి ఖాదర్ భాష రమణ శివ మల్లీ నరసింహారెడ్డి ఆనంద్ హేమంత్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## 14వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధి లోని 14వ వార్డు శ్రీనివాసనగర్‌లో నిర్వ హించిన ఇదేం ఖర్మ మన రష్ట్రానికి కార్య క్రమంలో టిడిపి కార్యకర్తలు ముఖ్య నాయ కులతో టీడీపీ ఇంఛార్జి జివి ప్రవీణ్‌కుమార్ రెడ్డితోపాటు వార్డులో పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు అందరినీ కలుపుకుని ఇంటింటికి తిరుగుతూ ప్రజలు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకోవటం, రాబోయే రోజుల్లో తెదేపా అధికా రం లోకి వస్తుందని ధైర్యం చెప్పి ముందుకు సాగారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీని వాసుల యాదవ్ రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మూళ్ళ అలీబేగ్ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ వినోద్‌కుమార్ 14వ వార్డు మాజీ కౌన్సిలర్ టప్పా మహ బూబ్ బాషా మస్తాన్ గోలె ఎస్ఎం భాష కరిముల్లా, భూన్, టింబర్ డిపో బాష , కడప పార్లమెంటు కార్యదర్శి తెలుగు యువత యమ్మనూరు ఆంజనేయులు, పెన్నా నగర్ మజీద్, 13వ వార్డ్ నాయబ్ పాల్గొన్నారు.

## హిందూ వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం

రాయచోటి.జనవరి12 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటిలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర హిందూ ప్రభుత్వం హిందూ వ్యతిరేఖ విధానాలకు వ్యతిరేఖంగా నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌కు గురువారం వినతి పత్రం సమర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు ఆద్వర్యంలో నిర్వంహించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం నందు గత వారంలో మూడు రెట్లు అధిక ధరలు పెంచిన కారణంగా అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినతర్వాత హిందూ ఆలయాలపై విచ్చలవిడిగా దాడులు జరుగుతు న్నా ఏ ఒక్కరిపై చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. ఎక్కడన్నా చర్య తీసు కుంటే వాడికి మతి స్థిమితం లేదని ఆ కేసును తప్పుదోవ పట్టించడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసయాదవ్, బిజేపి రాష్ట్ర కార్యదర్శి ఎన్.రమేష్‌నాయుడు మాట్లాడుతూ హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తు_న్న ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ఎంతో దూరంలేదని హిందువులందరిని చైతన్య పరిచి ఈ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రయత్నం చేస్తామని వీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాస్టర్లకు జీతాలు పెంచడం, మోసం చేయడం దీప దూప నైవేద్యాలకు నోచుకోని గుళ్లకు ఎలాంటి ఆర్థిక సాయం చేయడానికి ముందుకు రాకపోవడం రాష్ట్రంలో ప్రముఖ ఆలయాలలో అన్యమత ప్రచారం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. బిజేపి పొలిటికల్ ఫీడ్ బ్యాక్ కమిటి మెంబర్ సాయిలోకేష్ మాట్లాడుతూ టీటీడిలో పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు కోరారు.కార్యక్రమంలో బీజేపి నాయకులు గోపాల్ రెడ్డి, శివప్రసాద్, బి.సుబద్ర, రేపన శివప్రసాద్, పురుషోత్తం, శ్రీనివాసరెడ్డి, జికె నాగరాజు,

## పక్కీరుపల్లి, పాలన్నగారిపల్లిలో మన రాష్టానికి ఇదేమికర్మ కార్యక్రమం

రామాపురం.జనవరి12 ప్రభాతవార్త



రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అవినీతి, అక్రమాలు అరాచకాలు సాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని త్వరలోనే గద్దెదింపుదామని రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని చిట్లూరు పంచాయతీలోని పాలన్నగారిపల్లి పక్కీరుపల్లి గ్రామాలలో గురువారం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వైసిపి ప్రభుత్వం కొనసాగిస్తున్న అరాచకాల గురించి ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గత టీడిపి హయాంలో ముస్లీం మైనార్టీలకు అందేటటువంటి దుల్హన్ పథకం, రంజాన్‌తోపా, మసీదుల్లో పనిచేస్తే మౌజామ్లక జీతాలు ఇవ్వడం తదితర పథకాలను లేకుండా చేశారని ఆరోపించారు. ఈ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసి మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రతినిత్యం సామాన్యలు జీవితాలతో చలగాటం ఆడుతున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే ఎన్నికలు ఎప్పుడు వచ్చిన తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచేందుకు ప్రజలంతా సైనికుల్లా ముందకు కదలాలన్నారు.కార్యక్రంలో తెలుగుయువత ఉపాధ్యక్షులు దివ్యాకుమార్‌రెడ్డి, టీడిపి నాయకులు భవనం వెంకట్రామిరెడ్డి, నరేంద్రకుమార్‌రెడ్డి, రామక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిసిన వైస్‌చైర్మన్

ప్రొద్దుటూరు జనవరి 12, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఈద్గా మైదాన అభివృద్ధి పనులను టెండర్ దశకు వచ్చేందుకు కృషిచేసిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి కి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థన జరుపుకునేందుకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈద్గా మైదానాన్ని మరమ్మత్తులు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చొరవతో 60 లక్షల నిధులు మంజూరు చేసిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ పనులకు కార్యరూపం దాల్చి టెండర్ దశకు వచ్చేందుకు కృషి చేసిన సందర్భంగా వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్

గాలివీడు.జనవరి12 ప్రభాతవార్త

గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామం కరిమిరెడ్డిగారిపల్లిలో ఈ నెల 14, 15, 16వ తేదీన కీర్తిశేషులు కరిమిరెడ్డి బొజ్జమ్మ జ్ఞాపకార్ధం జిల్లా స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు స్థానిక నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా 30వేల రూపాయలు, రెండవ బహుమతిగా 20వేల రూపాయలు, మూడో బహుమతిగా 10వేల రూపాయలు అందజేయనున్నట్లు నిరా వ్రాహకులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన జట్టు వివరాలు ఈ నెల 13 తేదీలోగా నమోదు చేసుకోవాలని జట్లు వివరాలు నమోదు చేసుకునుటలకు హేమంత్ 9347452621, రామాం జులు 7093603006, నంబర్లకు కాల్ చేసి మీ జట్టు వివరాలు నమోదు చేసుకోగలరని తెలిపారు.

## క్రీడామైదాన పనులలో అలసత్వంపై సీఈవో ఫైర్

– నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలి

పులివెందుల రూరల్, జనవరి 12, ప్రభాతవార్త :



ఆంధ్ర అసోసియేషన్ సహకారంతో నూతనంగా పులివెందులలో నిర్మిస్తున్న క్రికెట్ స్టేడియం నిర్మాణ పనులు ఆలస్యంగా జరుగుతుండటంపై జిల్లా క్రికెట్ అసోసియేషన్ సీఈవో వెంకట శివారెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన పులివెందులలో జరుగుతున్న క్రీడామైదానం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మైదానంలో పచ్చిక ఏర్పాటు పనులు ఆలస్యం గా జరుగుతుండటంతో కాంట్రాక్టరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులో గా పనులు పూర్తి చేయాలని, ఆలస్యంగా జరగడానికి ఇబ్బందులు ఏంటి అని ప్రశ్నించారు. మళ్లీ పరిశీలనకు వచ్చినప్పుడు అనుకున్న ప్రకారం పనులు సాగాలన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టరు వీరభద్రారెడ్డి, జిల్లా అసోసియేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

పులివెందుల, జనవరి 12, ప్రభాతవార్త :



పులివెందుల పురపాలిక పరిధిలోని సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించాలని మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి సూచించారు. పట్టణంలోని వెంకటాపురం సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది అందరు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జగనన్న హౌసింగ్ కాలనీలో గృహాలు మంజూరైన లబ్ధిదారుల నుండి రూ.35వేలు కట్టించే విషయంలో సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛ పులివెందుల కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం వివేకానందుడు

–డా.ఎం.సుధాకర్‌రెడ్డి

రాయచోటి.జనవరి12 ప్రభాతవార్త



ప్రస్తుతం సమాజంలో యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి కోరారు. గురవారం స్థానిక కళాశాలలో శ్రీ వివేకానందుని జయంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు భారతదేశంలోని యువతకు అన్ని రకాల సూచనలు సలహాలు ఇచ్చిన ఆదర్శ పురుషుడు అన్నారు. సమావేశంలో రాయచోటి తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు భావితరాలకు ఆయన ఇచ్చిన సూచనలు సలహాలు ఎంతో ఉపయోగకరమన్నారు. యువత పెడదారిన పడితే సమాజం తప్పుదారిలో వెళ్తుందని వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఆశయాలు విద్యార్థులు చక్కగా చదివి నెరవేర్చాలని ఆయన కోరారు.

### సాంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి వేడుకలు



శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సాంప్రదాయం ఉట్టిపడేలా ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రంతి ఉత్సవాలు సాంప్రదాయకంగా జరిగాయి. ముఖ్యంగా గంగిరెద్దులు, హరిదాసులు రకరకాల రంగవల్లులతో కుటుంబ సభ్యులు సందడితో సంక్రాంతి వైభవంగా జరిగే విధంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలియజేస్తూ సంక్రాంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ రవిశంకర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

–ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు

రామాపురం.జనవరి12 ప్రభాతవార్త



యువత క్రీడలలో రాణించాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం రామాపురం, లక్కిరెడ్డిపల్లి మండాలల మద్య ఉన్న దూదేకుల పల్లిలో జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ ను శ్రీకాంత్ రెడ్డి, మోహన్‌రెడ్డిలు సందర్శించారు. వీరికి గ్రామస్థులు, యువకులు ఘన స్వాగతం పలికారు. కొద్ది సేపు శ్రీకాంత్ రెడ్డి క్రికెట్ ఆడి క్రీడాకారులను, యువకులును ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, గజేంద్రారెడ్డి, హస్తకళ డైరెక్టర్ హుసేనయ్య, సర్పంచ్ వలి, ఉప సర్పంచ్ రఫీ, వైఎస్సార్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాచపూడి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

బద్వేలు, జనవరి 12 ప్రభాతవార్త :




పట్టణంలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు సంక్రాంతి విశిష్టత, సాంప్రదాయంతో కూడిన పలు రకాల రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ పోటీలలో విద్యార్థినులు పాల్గొని వారి ప్రతిభ కనబరిచారు. అనంతరం కళాశాల ఏవో సాయికృష్ణ మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలోను, క్రీడలలోను విద్యార్థులు రాణిస్తూ విజయం సాధించేలా ప్రోత్సహించడం, వారిలో సృజనాత్మకతను పెంపొందించడం తమ విద్యా సంస్థ ధ్యేయం అన్నారు. అనంతరం పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలంలో సూర్యుడు మకర రాశిలో ప్రవేశించినపుడు వచ్చే పర్వదినం సంక్రాంతి అన్నారు. రైతులు పంటలు చేతికొచ్చిన తరువాత ఆనందంగా జరుపుకునే పండుగ అన్నారు. విద్యార్థులు చక్కగా రంగవల్లులు తీర్చిదిద్ది సాంప్రదాయం ఉట్టిపడేలా చేశారన్నారు. అనంతరం రామకృష్ణ సేవాసమితి సభ్యులు అంకయ్య, వెంకటరమణ లు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. మొదటి, రెండవ, మూడవ స్థానాలు పొందిన విద్యార్థినులకు కళాశాల తరుపున ప్రత్యేక బహుమతులు, మిగతా వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కోలాటాలతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సుజన, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, రామకృష్ణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే జగనన్న ఆశయం

వేంపల్లె, జనవరి 12, ప్రభాతవార్త :



ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని గిడ్డంగివారిపల్లెలో గురువారం రూ.8లక్షల పాడా నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంటును జడ్పీటీసీ సభ్యుడు రవి కుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, సర్పంచి రుక్మిణమ్మ, నాయకులు ఓబుళరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ఏ ప్రభుత్వాలు చేయని విధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. దివంగత వైఎస్ఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సీఎం జగన్ పాలన కొనసాగుతోందన్నారు. ఎంపీపీ లక్ష్మిగాయత్రి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర ప్రగతి ఒక్క సీఎం జగన్‌తోనే సాధ్యమని, మహిళల సాధికారత కోసం పెద్దపీట వేసిన ప్రభుత్వం వైకాపా అని చెప్పారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు రుద్ర రవిశంకర్‌రెడ్డి, జరపాల వరాలమ్మ, మాజీ సర్పంచి ఆర్‌ఎల్‌వి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీచైతన్య హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

వేంపల్లె, జనవరి 12, ప్రభాతవార్త :



వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు అన్నారు. విద్యార్థులకు పండుగ యొక్క విశిష్టత గురించి వివరించారు. సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో పంతగాని మంతనాలు

పాదయాత్రపై ఆయనకు అభినందనలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 12 ప్రభాతవార్త



మాజీ మంత్రి, తెలుగుదేశంపార్టీ యువ నాయకులు నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్, బొక్కసం సునీల్‌లు నారా లోకేష్‌కు అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా యువ గలం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు బొక్కసం సునీల్, సూర్య ప్రకాష్‌నాయుడులు నారా లోకేష్‌కు అభినందనలు అందజేశారు. ఈ సందర్బంగా రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీకి చెందిన పలు రాజకీయ అంశాలను ఆయన ప్రత్యేకంగా వీరితో చర్చించారు. ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని విజయవంతంగా గెలిపించే అంశంపై నారా లోకేష్ ప్రత్యేకంగా వీరితో చర్చించి ఎన్నికల్లో విజయావకాశాలు మెండుగా ఉండేందుకు పార్టీని బలోపేతం చేసేవిధంగా కృషి చేయాలని నారా లోకేష్ వారికి సూచించినట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికి రైల్వేకోడూరు నియోజకవర్గం ఈ దఫా ఎన్నికల్లో పూర్వవైభవానికి కృషి చేస్తామని, ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గం వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కలిసికట్టుగా పనిచేస్తామని, వైసిపి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయారని రైల్వేకోడూరులో కచ్చితంగా తెలుగుదేశంపార్టీ విజయదుందుబి మోగించడం ఖాయమన్నారు.

## జీవో నెం.1ను సస్పెండ్ చేయడం హర్షణీయం

వేంపల్లె, జనవరి 12, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రహదారులపై బహిరంగ సభలు, ర్యాలీల నిర్వహణకు అనుమతులు లేవంటూ ఈనెల 2వ తేదీన జారీ చేసిన జీవోనెం.1ను ఈనెల 23వరకు సస్పెండ్ చేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని, శుభ పరిణామమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఇప్పటికైనా వైకాపా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని, విజ్ఞత ప్రదర్శించి జీవో నెం.1ను ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## నిరుపేదలకు నిత్యావసర సరకులు పంపిణీ

రైల్వేకోడూరు రూరల్, జనవరి 12 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని నిరుపేదలకు సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని నిత్యావసర సరకులను అందజేస్తున్నామని వి క్టరి పాఠశాల ఉపాధ్యాయులు చిన్నయ్య తెలిపారు. ఈ సందర్భం గా పట్టణంలోని తులసీరాం వెను కభాగంలో ఉన్న నిరుపేదలకు దాదాపు 1500 విలువ చేసే నిత్యావసర సరకుల ను సిఐ ఎస్.విశ్వనాథ్‌రెడ్డిచే పంపిణీ చేస్తున్నామని చిన్నయ్య తెలిపారు. సిఐ విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ పండుగ సమయాల్లో నిరుపేదలకు తమవంతు సాయంగా నిత్యావసర సరకులు అందజేయడం గొప్ప విషయమని ఆయన అన్నారు. సమాజంలో ఉన్న ప్రతిఒక్కరు ఏదోక రూపంలో నిరుపేదలను ఆదుకోవాలన్నారు. వారి సేవలను సిఐ విశ్వనాథ్‌రెడ్డి అభినందించారు.

## ప్రజా సమస్యలపై ఆర్డీవోకు వినతి

బద్వేలు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని సిద్దవటం రోడ్ విద్యా నగర్‌లోని డికేటి స్థలాలలో నిర్మాణాలు చేపట్టిన గృహాలకు తహసీల్దారు నోటీసులు జారీ చేయడం వలన గురువారం విద్యా నగర్‌కు చెందిన పలువురు ప్రజలు ఆర్డీవో ఆకుల వెంకటరమణకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ముంపుకు గురైన పలువురు ప్రజలు మాట్లాడుతూ సోమశిల మునక ప్రాంతానికి చెందిన తాము 2004 సంవత్సరంలో పూర్తిస్థాయిలో మా గ్రామాలు ముంపుకు గురై ఖాళీ చేయడం జరిగిందని, అప్పుడు బద్వేలులోని విద్యా నగర్‌లో నివాసం చేసి బద్వేలు రెవిన్యూ పొలంలో 90 శాతం డికేటి పొలాలు ఉండడం వలన డికేటి పొలాలు కొని తాము నివాసం ఉండేందుకు నిర్మాణాలు చేసుకున్నామని, ఇప్పుడు మాకు డికేటి పొలంలో నివాసం ఉండకూడదని నోటీసులు జారీ చేయడం, ఇళ్లపై అతికించి నోటీసులు జారీ చేస్తే తాము తలదాచుకునేందుకు కూడా లేదా అంటూ పలువురు ప్రజలు ఆర్డీవోను ఆశ్రయించారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలో 80 శాతం డికేటి స్థలాలు, 20 శాతం మాత్రమే రిజిస్ట్రేషన్ స్థలాలు ఉండడం వలన ఉన్న డికేటి స్థలాల్లోనే నివాసాలు ఉన్నామని, ఉన్నపలంగా నోటీసులు జారీ చేయడం వలన పలువురు ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

## రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

బద్వేలు, జనవరి 12 ప్రభాతవార్త :



స్వామి వివేకానంద 161వ జయంతి బద్వేలు రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం ఆధారంగా పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో పట్టణంలోని మరియు చుట్టుప్రక్కల గ్రామల నుండి 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.వి.రావ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు. వారి జయంతిని పురస్కరించుకొని బద్వేలులో ఘనంగా నిర్వహించడం చాలా గొప్ప విషయం అని, ఈ కార్యక్రమానికి హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మెన్ సాయి కృష్ణ మాట్లాడుతూ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నామని, చాలా మందికి స్వామి వివేకానందుని గురించి తెలిసేందుకు ఈ ప్రయత్నం సేవాసమితి ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. అనంతరం పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలిచిన శ్రీ జన్య సాయికి రూ.3 వేలు, రెండవ బహుమతి సౌమ్యకు రూ.2 వేలు, మూడవ బహుమతి నక్షత్రకు వెయ్యి రూపాయలు ప్రోత్సాహక బహుమతులు అందజేయడమేగాక పాల్గొన్న విద్యార్థులకు వివేకానంద సాహిత్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి సభ్యులు రాంబాబు, బద్వేలు రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు అంకయ్య, అమరనాధ్ రెడ్డి, శశిధర్, వెంకట రమణ, మురళీధర్ రాజు, ఆదిక్రిష్ణా రెడ్డి, సుబ్బరాయుడు, నాగేశ్వర్ రెడ్డి, రామాంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్బీకె ఆకస్మిక తనిఖీ

– వ్యవసాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజ

బద్వేలు రూరల్, జనవరి 12 ప్రభాతవార్త :

మండల పరిధిలోని వనంపు ల, వీరబల్లి, పుట్టాయపల్లి, చిం తలచెరువు గ్రామాలలో నిర్మాణం లో ఉన్న రైతు భరోసా కేంద్రాల ను సహాయ వ్యవసాయ సంచాల కులు మర్రిపాటి నాగరాజ పరిశీలించడం జరిగింది. వీరబల్లి రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి కాంట్రాక్టర్ పోకల భాస్కర్ రెడ్డితో త్వరగా పూర్తి చేయాలని, ఎరువులు నిల్వ ఉంచుకోవడానికి గ్రామ వ్యవసాయ సహాయకులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అదే విధంగా తిప్పనపల్లి రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. తిప్పనపల్లె ఆర్బీకే లో 1,2,3 బస్తాలు (భారత్ ఎన్ఎఫ్ సిఎల్) యూరియా ఉందని, రైతులందరూ ఈ యూరియాను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఇ-పంట నమోదు చేసుకుంటేనే ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు అందుతాయని తెలిపారు. పిఎం కిసాన్ ఇ-కేవైసీ చేయించుకోవాలని కొంత మంది రైతులకు రైతు భరోసా పిఎం కిసాన్ జమ కాని వారు సంబంధిత బ్యాంకుకు వెళ్ళి ఎన్‌పిసిఐ చేయించుకుంటే అకౌంట్ యాక్టివేట్‌లో ఉంటుందని తెలిపారు. రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. రైతులకు సమస్యలు ఉంటే పిర్యాదులను వ్యవసాయ అధికారులకు గానీ లేదా తమ దృష్టికి గానీ తీసుకురావాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. సంబంధిత ఆర్బీకే ఇన్‌ఛార్జ్‌లు ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా కావాలంటే ఇండెంట్ పట్టాకొని తెప్పించుకోవాలని, ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర మోహన్ రెడ్డి, వీరబల్లి ఆర్బీకే ఇన్‌ఛార్జ్ వెంకటేశ్వర్లు, తిప్పనపల్లి ఆర్బీకే ఇన్‌ఛార్జ్ సందీప్, వీరబల్లి ఆర్బీకే కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం యువతకు మార్గదర్శకం..!!

చిట్వేలి, జనవరి 12 ప్రభాతవార్త



స్వామి వివేకానందుని జీవితం యువతకు ఎప్పటికీ మార్గదర్శకమని చిట్వేలి ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని ఎన్‌సిసి అధికారి పశువుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యునిగా భారతీయ ఆధ్యాత్మిక గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియపరిచిన బహుముఖ మేధావి అని అన్నారు. ఎన్‌సిసి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా ఉన్నత ఆశయాలతో వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు డేవిడ్ ప్రసాద్, కిరణ్‌కుమార్‌రాజు, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ సుబ్రమణ్యం, సచివాలయ సిబ్బంది జగదీష్, రిషిత, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



అట్లూరు, జనవరి 12 ప్రభాతవార్త :

మండలంలోని మన్యంవారిపల్లె, మాడపూరు పంచాయతీల సచివాలయాల సముదాయాలను గురువారం ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ ప్రారంభించారు. మాడపూరు పంచాయతీ పరిధిలోని చిన్నరాచపల్లె గ్రామానికి మాడపూరు బస్ స్టాప్ నుండి చిన్నరాచపల్లె వరకు కోటి 15 లక్షల రూపాయలు నిధులతో తారు రోడ్డుకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ గత ఉప ఎన్నికల్లో పాల్గొన్న పంచాయతీరాజ్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హామీలో భాగంగా బద్వేలు నియోజకవర్గంలో సుమారు రూ.52 కోట్లతో రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మాడపూరు పంచాయతీలోని చిన్నరాచపల్లెకు కోటి 15 లక్షల రూపాయలతో రోడ్డు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణా రెడ్డి, మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసి అందూరు రామకృష్ణారెడ్డి, పశు గణాభివృద్ధి శాఖ డైరెక్టర్ రొండా మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజవోలు సుబ్బారెడ్డి, పోతిరెడ్డి రెడ్డెయ్య, పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, ఇరగంరెడ్డి భాష్కర్ రెడ్డి, ఇఇ నాగరాజు, డిఈ అమరనాథ్, వంకెల పెద్ద పోలిరెడ్డి, మన్యంవారిపల్లె సర్పంచ్ వెంకటమ్మ, గంగిరెడ్డి, సగిలి శ్రీనివాసులురెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మద్దిక పరందామ రెడ్డి, కామసముద్రం సర్పంచ్ ఆర్.వి.సుబ్బారెడ్డి, మద్దిక మునిరెడ్డి, రమణారెడ్డి, శ్యాంసుందర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు మారుతీ రాజు సేవలు మరువలేనివి

– అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్

బద్వేలు అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త :



పాత్రికేయ రంగంలో 20 సంవత్సరాల పాటు సుధీర్ఘంగా పనిచేసి బద్వేలు ప్రాంత ప్రజల ఆదరాభిమానాలు పొందిన సీనియర్ పాత్రికేయుడు పూనిపర్తి మారుతీ రాజు అకాల మరణం చాలా బాధాకరమని అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, బిజ్జం రమణ, ఆడిటర్ గండికోట శివ కుమార్, జిఎన్ గోల్డ్ ప్యాలెస్ అధినేత గానుగపెంట రమేష్ బాబు, సింగసాని గురు, ఆవుల శ్రీనివాసులు, సర్పంచ్ నరసింహ యాదవ్, శ్రీనివాసులు యాదవ్, అంజి, నారాయణతో పాటు పలువురు అన్నారు. గురువారం మారుతీ రాజు వైకుంఠ సమారాధన కార్యక్రమం శ్రీనివాసపురంలోని ఎస్‌కె హ్యాపీ హోమ్స్‌లోని వారి స్వగృహం నందు నిర్వహించారు. ముందుగా మారుతీ రాజు చిత్రపటానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు అఖిల్, వీ రాంజనేయ రాజు, అనిల్ కుమార్ రాజులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అడా ఛైర్మెన్ గురుమోహన్ మాట్లాడుతూ పాత్రికేయుడు పూనిపర్తి మారుతీ రాజు 20 సంవత్సరాలుగా బద్వేలు ప్రాంతంలో ప్రజా సమస్యలను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విధంగా కృషిచేశారన్నారు. మంచి తనానికి మారుపేరుగా నిలిచి అధికారులు, నాయకులు, ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్న వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారు భగవంతుని సన్నిధికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పలువురు ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మారుతీ రాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

